రెస్క్యూ సేవలు కీలకం

- ఆధునాత శిక్షణ అందించాలి
- అంతర్జాతీయ పనిముట్లను సమకూర్చుకోవాలి
- డీజీఎంఎస్ సేఫ్టీ ప్రభాత్ కుమార్

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీజీఎంఎస్ ప్రభాత్ కుమార్

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 15: ప్రకృతి విరుద్ధ పని స్థలాల్లో పనిచేసే టైంలో ప్రమాదాలు జరిగితే రెస్క్యూ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని డీజీఎంఎస్ ధన్‌బాద్ సేఫ్టీ ప్రభాత్ కుమార్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని మెయిన్ రెస్క్యూ స్టేషన్‌లో 11వ తేదీ నుంచి జరుగుతున్న 52వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి, మాట్లాడారు. బొగ్గు, మెటల్ మైన్స్ సంస్థల్లో ఉత్పత్తి కంటే రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులను, యంత్రాలను రక్షించడంలో రెస్క్యూ సభ్యుల పాత్ర ఘనమైనదన్నారు. అలాంటి రెస్క్యూ సభ్యుల సంఖ్యను పెంచుకోవడంతోపాటు వారికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పని ముట్లను అందుబాటులో ఉంచి ఆధునాతన శిక్షణ అందిస్తూ నైపుణ్యాన్నిపెంపొందించాలని సూచించారు. రెస్క్యూ సభ్యుల శిక్షణపై యాజమాన్యాలు ప్రత్యే క దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సంస్థ అభివృద్ధి ప్రమాదాల నివారణపై ఆధారపడి ఉంటుందని గుర్తు చేశారు. ప్రమాదాలు జరుగకుండా రక్షణపై మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులను సైతం రక్షణ సూత్రాల అమలుపై ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ చైతన్యపరిచాలని సూచించారు. ఇక్కడ సంస్థ డైరెక్టర్స్ జీ వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్‌వీకే శ్రీనివాస్, డీజీఎంఎస్ భూషన్‌ప్రసాద్, డీఎంఆర్ఎస్ శ్యామ్ మిశ్రా, ఉమేష్ సవార్కర్, ఎన్. నాగేశ్వర్‌రావు, ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, రెస్క్యూ జీఎం వెంకటేశ్వర్లు, కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురువయ్య, రీజియన్ జీఎంలు చింతల శ్రీనివాస్, సుధాకర్‌రావు, సాంబయ్య, ఎస్ఓటూ జీఎం సాంబయ్య, డీజీఎం రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

నేటి నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

కోరుట్ల, డిసెంబర్ 15: పట్టణంలోని పురాతనమైన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయానికి రంగురంగుల దీపాలను అలంకరించి ముస్తాబు చేశా రు. ఆలయ ప్రధాన అర్చకుడు బీర్నందీ లక్ష్మీనర్సింహ చార్యులు వైదిక నిర్వహణలో పద్మావవీ, గోదా దేవీ సమేత వేంకటేశ్వర స్వామివారికి ప్ర త్యేక పూజలు, విశేష అలంకరణ చేశారు. జనవ రి 17వ తేదీ వరకు ధనుర్మాసోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారి విక్రమ్ తెలిపారు. ఆలయంలో వైకుంఠ ఏకదాశి (ముక్కోటి ఏకాదశి), లక్ష పుష్పార్చన, వన మహోత్సవం, కుడారై ఉ త్సవం, గోదా, రంగనాయకుల కల్యాణం, ఉం జల్ సేవా, ఏకాంత సేవ పూజలు జరుగుతాయ ని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ధర్మపురిలో నేటి నుంచి..

ధర్మపురి, డిసెంబర్ 15: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయంలో శనివారం నుంచి ధనుర్మాసోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 16 నుండి వచ్చే నెల 14వ వరకు ప్రధాన దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 23న ఉదయం 3 గంటల నుంచి ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే జనవరి 13న ఉదయం 11 గంటలకు శేషప్ప కళావేదికపై గోదా కల్యాణం వైభవంగా నిర్వహిస్తామన్నారు.

శాసనసభాపతికి శుభాకాంక్షలు

తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా నియమితులైన గడ్డం ప్రసాద్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు సీహెచ్ విజయరమణారావు, మక్కాన్ సింగ్ రాజ్‌ఠాగూర్ కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

- పెద్దపల్లి, డిసెంబర్ 15(నమస్తే తెలంగాణ)

బీసీల గొంతుకగా ఉంటా

- మంత్రి పొన్నం ప్రభాకర్

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సత్కరిస్తున్న గౌడ సంఘాల నేతలు

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 15: బడుగు బలహీనవర్గాల గొంతుకగా ఎప్పటికీ ఉంటానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ గౌడ సంఘం, పీసీసీ కల్లుగీత సెల్ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు గౌడ సంఘాలు ఆత్మీయ సత్కారం చేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు కేశం నాగరాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పొన్నం మాట్లాడారు. ఐకమత్యంతో ఉంటే బీసీలు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. ముఖ్యంగా బీసీ కులగణన, జనగామ జిల్లాకు సర్దార్ పాపన్నగౌడ్ పేరు పెట్టే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు.ఇక్కడ మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్, మాజీ ఎమ్మెల్యే రాజలింగం, గౌడ సంఘం కార్యనిర్వహక అధ్యక్షులు శంబుల శ్రీకాంత్‌గౌడ్, గౌడ సంఘం కోశాధికారి పి హరిచరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'నేషనల్ చాంపియన్‌షిప్' అథ్లెటిక్స్‌కు ఎంపిక

అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): నేషనల్ చాంపియన్‌షిప్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. గుజరాత్‌లోని అహ్మాబాద్‌లో నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్-14, 16 జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలు ఫిబ్రవరిలో జరుగనున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సదరు పోటీలకు క్రీడాకారుల ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన 13మంది క్రీడాకారులకు పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ చూపిన వారికి పథకాలు బహూకరించారు. అనంతరం తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ స్టేట్ అబ్జర్వర్ కరోళ్ల వెంకటస్వామి గౌడ్, జిల్లా అధ్యక్షుడు చిక్కాల రామారావు మాట్లాడుతూ, క్రీడాకారులు జాతీయ స్థాయిలో తమ ప్రతభను చాటి, జిల్లాకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. అథ్లెటిక్స్‌లో జిల్లా క్రీడాకారులు మంచిగా రాణిస్తున్నారని తెలిపారు.

అప్పుడే పెండ్లి వద్దని

- పురుగుల మందు తాగి డిగ్రీ విద్యార్థి ఆత్మహత్యాయత్నం
- హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతూ మృతి
- నంది మేడారంలో విషాదం

ధర్మారం, డిసెంబర్15 : తాను చదువుకుంటానని, ఇప్పుడే పెళ్లి వద్దంటూ డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నించగా, చికిత్స పొందుతూ మరణించింది. ధర్మారం ఎస్ఐ-2 అశ్విని వివరాల ప్రకారం.. ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన కట్ట రమ, తిరుపతి దంపతులకు కూతురు శ్రీజ (18). ఆ యువతి ధర్మారంలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో సెకండియర్ చదువుతున్నది. అయితే ఆమెకు కుటుంబసభ్యులు పెళ్లి చేస్తామని చెప్పడంతో పెండ్లి వద్దని చెప్పింది. దీంతో డిగ్రీ చదువుతున్న సమయంలో పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక మానసికంగా కుంగిపోయింది. జీవితంపై విరక్తి చెంది ఈ నెల 10న ఇంటిలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబసభ్యులు చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు కుటుంబ సభ్యులు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి ఈ నెల 14న రాత్రి శ్రీజ మరణించింది. కాగా శ్రీజ తండ్రి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ-2 అశ్విని తెలిపారు.

గల్ఫ్ వలస కార్మికులకు ఉచిత ఉపాధి శిక్షణ

జగిత్యాల రూరల్, డిసెంబర్ 15: గల్ఫ్ వలస కార్మికులకు ఉచిత ఉపాధి శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కొరకు ఐవోఎం సౌజన్యంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ న్యాక్ ఆధ్వర్యంలో విదేశాల నుంచి తిరిగి వచ్చిన కార్మికులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణలో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్స్ 30 మందికి, జనరల్ ప్లంబర్స్ 50 మందికి, తాపీ మేస్త్రి 60 మందికి, సెంట్రింగ్ కార్పెంటర్ 50 మందికి , బార్ బిల్డింగ్ అండ్ స్టీల్ ఫిక్సింగ్‌లో 60 మందికి 15 రోజుల పాటు ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజనం అందిస్తామన్నారు. శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఆసక్తి గల గల్ఫ్ కార్మికులు ఈనెల 18 సాయంత్రం 5 గంటల వరకు జగిత్యాల ఎంప్లాయిమెంట్ కార్యాలయం కలెక్టరేట్ రూం నంబర్ 218లో లేదా న్యాక్ సెంటర్ నూకపెల్లిలో లేదా రాయికల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830. NT-314474

PLOT FOR SALE

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199. NT-313050

REAL ESTATE

★రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర॥ సెల్: 9381128358 NTK-316690

CHANGE OF NAME

★I, Kamli Ramesh S/o. Kamililal Changed My Surname as KAMILI RAMESH H.No. 12-19/5 Padmanagar, Thangallapally, Rajanna Siricilla T.S. NTK-00000

★I, Kamili Ramesh S/o. Kamililal, H.No. 12-19/5 Padmanagar, Thangallapally Rajanna Siricilla Kamli Kamalavva (old Name) My Mother Name Changed as KAMILI KAMALA (New Name) NTK-00000

★I, Kamili Ramesh S/o. Lalaiah Kamli (old Name) H.No. 12-19/5, Padmanagar, Thangallapally Rajanna Sircilla. My Fother Name Changed as KAMILILAL (New Name) NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194